తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
01 డిసెంబర్ 2024
పేజీలు : 08

# మాది దొరల ప్రభుత్వం కాదు..
# ప్రజా ప్రభుత్వం



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బిఆర్ఎస్ వాళ్లు ఏడుస్తూనే ఉండండి, మేం రైతులకు పండుగలు చేసుకుంటూ ముందుకు పోతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం సాయంత్రం ఆయన మహబూబ్నగర్ లో ఏర్పాటుచేసిన రైతు పండుగ బహిరంగ సభలో ప్రసంగించారు. ఏడ్చేవాళ్లే బిఆర్ఎస్ తో ఉంటారు, పండుగ చేసుకునేవారు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉంటారని అన్నారు. మీరు ధర్నాలు, ఉద్యమాలు చేస్తాం అంటే చూస్తూ ఊరుకోము, ఏ అంశాన్ని వదిలి పెట్టకుండా చెప్పినవన్నీ చేసుకుంటూ ముందుకు పోతాం అని అన్నారు.

- బిఆర్ఎస్ వాళ్లు చూస్తూనే ఉండండి
- రాబోయే నాలుగు ఏళ్లు మేము రైతు పండుగలు చేస్తాం
- పదేళ్లలో రైతులకు మీరు చేసింది ఏమీ లేదు
- పాలమూరును ఎడారి చేశారు
- కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికతో రికార్డ్ స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి సాధించాం
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

8లో..

## విద్యాసంస్థలు బంద్ విజయవంతం

### విద్యాశాఖ మంత్రిని నియమించాలి

నారాయణఖేడ్ నవంబర్ 30 (జనం సాక్షి)

ఫుడ్ పాయిజన్‌పై ప్రభుత్వం స్పందించాలని విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్,ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా కో కన్వీనర్ అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్స్, గురుకులాలో ప్రభుత్వ పాఠశాల లో రోజు వారీగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ప్రభుత్వాలు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నామ




మాత్రమే సందర్శిస్తున్నారని ఫుడ్ పాయిజన్ ఎందుకు జరుగుతుందో దానిపై ఆరా తీయడం లేదని అన్నారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక కమిటీని వేసి హాస్టల్ టూ హాస్టల్ తనిఖీలు చేయాలన్నారు. 8లో..

## పట్టపగలే యదేచ్చగా అక్రమ మట్టి రవాణా

కౌడిపల్లి నవంబర్ 30 (జనం సాక్షి)

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామంలో అక్రమ మట్టి రవాణా జరుగుతుండగా రెవెన్యూ శాఖ చోద్యం చూస్తుంది. ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్చగా మట్టిని తరలిస్తున్నారు. వారు తీసుకున్న అనుమతులు ముగిసినా కూడా అదే అనుమతి పత్రాన్ని చూపిస్తూ మట్టిని యదేచ్చగా తరలిస్తున్నారు. ఇట్టి విషయమై తహసిల్దార్ ఆంజనేయులుకు సమాచారం అందించగా ఆర్ఐ శ్రీహరిని ఘటన స్థలానికి పంపించి అక్రమ మట్టి తలలింపును నిలిపివేశారు. మండలంలో అనుమతులు లేని మట్టి తవ్వకాలపై తమ దృష్టికి వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని మీడియా ముఖంగా హెచ్చరించారు.





## డిసెంబర్ 7 నుండి
## సీఎం కప్ క్రీడా పోటీలు

- మూడు దశల్లో సీఎం కప్ క్రీడా పోటీలు
- క్రీడా పోటీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 30 (జనంసాక్షి)

డిసెంబర్ 7నుండి నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేకాధికారులు, వివిధ స్పోర్ట్స్ కమిటీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో సీఎం కప్ పోటీలు, డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16వ తేదీ నుండి 21 వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిష్పక్షిక వాతావరణంలో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి వివిధ శాఖల అధికారులు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి, మండల, మునిసిపల్, జిల్లాలో జరిగే పోటీలకు విస్తృత ప్రచారం చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మండలంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు సభ్యులను క్రీడా పోటీల్లో భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మహిళా ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజా ప్రతినిధులను, క్రీడా పోటీలకు ఆహ్వానించాలని సూచించారు. క్రీడా పోటీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మండల గ్రామస్థాయిలో కల్పించాలని క్రీడా ప్రాంగణంలో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చేలా క్రీడా పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజ రాణి, జిల్లా యువజన,మరియు క్రీడా శాఖాధికారి ఏం. ఖాసీం బేగ్, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.




## రైతు అవగాహన కార్యక్రమానికి బయలుదేరిన రైతులు

### జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, నవంబర్ 30 (జనంసాక్షి)

రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు వెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ బియం. సంతోష్ తెలిపారు. శనివారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి 100 ప్రత్యేక బస్సుల్లో 5000 మంది రైతులు అందరినీ మహబూబ్ నగర్‌కి తీసుకో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణ సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతీ బస్సుకు ఒక లైజన్ అధికారి, నోడల్ అధికారురి, ఒక కానిస్టేబుల్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని బస్సులు కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు, రైతులు పాల్గొన్నారు.



## రైతు పండుగకు భారీగా తరలిన రైతులు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

పాలమూరులో శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు పండుగకు సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు నారాయణపేట మండలం నుంచి భారీ ఎత్తున రైతులు తరలి వెళ్లారు. మండలం నుంచి 13 ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాల్లో వెళుతున్న వాహనాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపూరం సదాశివ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, రాజారెడ్డి ఆధ్వర్యంలో తరలి వచ్చారు.



## రైతు పండుగకు తరలిన రైతులు

మాగనూర్(జనం సాక్షి):

పాలమూరులో శనివారం జరిగిన రైతు పండుగ ఉత్సవాలకు మా గనూర్ మండలం నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో మాగనూరు మండలంలోని 16 గ్రామపంచాయతీల నుండి రైతులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. పార్టీ శ్రేణులను మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు.

# ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం

### పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, అంబేద్కర్ యువజన సంఘం

మక్తల్ నవంబర్ 30 (జనంసాక్షి)

ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజనం కలుషితానికి కారకులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మక్తల్ ప్రాంతంలో బందు నిర్వహించారు. ఈ సందర్భంగా బంద్ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకో కు పిడిఎస్ యు జిల్లా నాయకులు అజయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా




ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు. విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం లోపంతో ఉండడం వల్ల కలుషితం అవ్వడం వల్ల అనేకమంది విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు. మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల రెండుసార్లు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఫుడ్పాయిజన్ కావడం అనేది అది కూడా అధికారుల పర్యవేక్షణ జరగడం అనేది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి నియమించలేదు. విద్యా సంస్థల పైన పర్యవేక్షణ లేదు. చాలా మండల కేంద్రంలో ఎంఈఓ పోస్టులు, డిఓ పోస్టులు ఖాళీగా మిగిలిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు అసలే లేవు. విద్యార్థి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉచిత పథకాల పేరుతోనే ప్రజల్ని పక్కదో పటించడం అనేది సరైనది కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ కారకులను శిక్షించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ గల కారణాలను బయటకు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా సంఘాల ఆధ్వర్యంలో మరింత ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నయ్యుమ్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్యా, పిడిఎస్యు నాయకులు వెంకటేష్, రమేష్, శివ, భానుచందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేట సదర్ ఉత్సవాలు జిల్లా చరిత్రలో నిలిచిపోతుంది

### సదర్ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు బాలప్ప

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 25న నిర్వహించిన సదర్ సయ్యాట ఉత్సవాలు జిల్లా చరిత్రలో నిలిచి పోతుందని నిర్వాహక అధ్యక్షుడు గొల్ల బాలప్ప యాదవ్ అన్నారు. శనివారం ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలప్ప,కన్వీనర్ రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ సదర్ ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో కన్వీనర్ రఘువీర్ యాదవ్ తో పాటు కోశాధికారి గోపాల్ యాదవ్ ఉపకోషాధికారి చెన్నప్ప యాదవ్ కో కన్వీనర్లు తిరుపతి యాదవ్ గొల్ల కృష్ణయ్య యాదవ్ జి చిన్నయ్య యాదవ్ జైంట్ కన్వీనర్లు రాజేష్ యాదవ్ చెన్నకేశవులు యాదవ్ మీడియా ఇన్చార్జులు భాస్కర్ యాదవ్ ఊషప్ప యాదవ్ లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు శాసమొల్ల బాలప్ప యాదవ్, పెంటప్ప యాదవ్ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం కన్వీనర్ వెంకటేష్ యాదవ్, యువ యాదవ నాయకులు వై కురుమూర్తి యాదవ్ వెంకటేష్ మేస్త్రి యాదవ్ కృష్ణ మేస్త్రి యాదవ్ తదితరులు పాల్గొని సదర నిర్వహణ సమీక్ష సమావే శాన్ని జయప్రదం చేశారనీ అన్నారు. ప్రతిష్టాత్మకంగా జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన సమావేశానికి సభాఅధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే చిట్టెంపర్నికమ్మ ,మొట్ట మొదటి విరాళాన్ని ప్రకటించి ప్రోత్సహించిన శివకుమార్ రెడ్డి, అడిగిన వెంటనే సభకు విశిష్ట అతిథులుగా ముఖ్య అతిథులుగా ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన అతిరథ మహారథులు నాగురావ్ నామాజీ, మున్సిపల్ చైర్మన్ గంది అనసూయ , వైస్ చైర్మన్ హరి నారాయణ భటాడ్,, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, భీష్మ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి, యాదవ మహాసభ నాయకులు జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర హరిబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ యాదవ్, రాష్ట్ర యాదవ మహాసభ నాయకులు దారమొని శ్రీనివాస్ యాదవ్ ,సదర్ స్పెషలిస్ట్ లడ్డు యాదవ్, బృందం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని అధికార బృందం, కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా తరపున గత 15 రోజులుగా ప్రచారాన్ని కల్పించి సహకరించిన పాత్రికేయ బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మరొక్కసారి సదర్ ఉత్సవములు పూల మతాలకతీతంగా హాజరై ఆనందించిన ప్రజలకు హిందూ బంధువులకు యాదవ సోదరులకు ప్రత్యేకధన్యవాదములు తెలిపారు.



# విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా

మాగనూరు నవంబర్ 30 (జనంసాక్షి)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మండిపడ్డారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ సంఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బందు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు, ప్రతిరోజు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో సామాజిక వసతి గృహాల్లో ,గురుకులాల్లో కేజీబీవీ లో సమస్యలతో సతమతవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రధానంగా విద్యారంగానికి మంత్రి లేకుండానే సంవత్సరం గడిచిందని సమస్యల పైన కనీస సమీక్ష నిర్వహించే పరిస్థితి కుడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అలాగే విద్యాశాఖ మంత్రినీ భర్తీ చేయాలని ఆయన తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సూర్య ప్రకాష్, నాయుడు, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు,



## నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

ఉర్కొండ నవంబర్ 30 (జనం సాక్షి)

మండలంలో ఎవరు ఆపదలో ఉన్న నేనున్నానని సహాయపడే వారు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అని బిజెపి సీనియర్ నేత రేపని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఊరుకొండపేట గ్రామానికి చెందిన సాటు చిన్న భీమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. రేపని శ్రీనివాస్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి (ఎంజెఆర్) సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు జుంటుపల్లి ఆంజనేయులు, రామాంజ నేయులు, కొండ హనుమంతు బాలస్వామి, కటమోని శివ, బి. శివ కృష్ణయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ జెపిసి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విజిట్



**నాణ్యత కలిగిన భోజనాన్ని అందించాలి**

**రాష్ట్ర కార్యదర్శి వి వెంకటన్న గౌడ్**

**పెబ్బేరు నవంబర్ 30 (జనం సాక్షి)**

పెబ్బేరు పుర పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను బి.సి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి వెంకటన్న గౌడ్ సందర్శించారు. బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాచాల యుగేందర్ గౌడ్ ఆదేశానుసారం శనివారం మధ్యాహ్న సమయంలో బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అమలు చేస్తున్న రోజువారి మెనూ, భోజనాన్ని పరిశీలించారు. గురుకుల పాఠశాలలో 465 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి కావలసిన వసతి సౌకర్యాలను పూర్తిస్థాయి వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న గురుకుల పాఠశాల అద్దె భవనం కావడంతో సౌకర్యాలకు కొంత ఇబ్బందికరంగా ఉందని, విద్యార్థులు ఉపాధ్యాయులు జేఏసీ నాయకులకు వివరించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆడపిల్లలు కావడంతో ఆరోగ్య ఇబ్బందులు ఉంటాయని, వారికి కావలసిన వైద్యం జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా చదువును కొనసాగించాలని ఉన్నత స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ పొలిటికల్ సభ్యులు సురేష్ సాగర్, రామచంద్రయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందే జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగ అంశంపై విద్యార్థులకు అవగాహన

**శ్రీరంగాపూర్ నవంబర్ 30 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లాలోని శ్రీ రంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, అభ్యసనం, సమస్యా పరిష్కారం, మెరుగైన శ్రద్ధ, సృజనాత్మకత, ఆసక్తి, మానసిక శక్తి, మానసిక సమతుల్యత, రోగ నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది ఆందోళన నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. బహుళ ప్రయోజనాలున్న సూపర్ బ్రెయిన్ యోగా ఆరోగ్యవంతమైన మేధో సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. పాఠశాలలో సూపర్ బ్రెయిన్ యోగాను ప్రతిరోజు ప్రార్థనా



సమయంలో విద్యార్థులచే చేయించడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని తెలిపినారు. తరువాత కార్యశాలలలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించినారు. తాను రాష్ట్ర మరియు అంతర్జాతీయ సదస్సులలో సూపర్ బ్రెయిన్ యోగ అంశంపై సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను కళాశాల ప్రిన్సిపాల్‌నకు అందజేసినారు. విద్యార్థులు అడిగిన సందేహాలను అందె జీవన్ రావు తగిన సమాధానాలతో నివృత్తి చేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు కురుమూర్తి, వెంకట కృష్ణ, శ్రీనివాసులు, మండల విద్యాధికారి హన్మంతు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాగేంద్రం గౌడ్, భోదన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏమి ఉద్ధరించారని రైతు పండుగ

## బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రైతు సమస్యలు పరిష్కరించకుండా హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఉద్ధరించారాని రైతు పండుగ జరుపకుంటున్నారని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఉత్సవాలు జరుపుకునే అర్హత ఏమాత్రం లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన రైతు సంబరాలు అని హాడవిడి చేయడం విడ్డురంగా ఉందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ తడిసెంబర్ 9 న అధికారం లోకి వస్తాం అదే రోజు మాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా 50 శాంత కూడా రైతుల బ్యాంక్ అప్పులు మాఫీ చేయలేదన్నారు.



రైతులకు ఇస్తున్న పెట్టుబడి సాయం రైతు బందు ఇవ్వలేదనీ.వరికీ బోనస్ 500 రూపాయలు అని చెప్పి ఇప్పుడేమో సన్నాలకు మాత్రమే అనడం, రైతులను మోసం చేయడమేనని అన్నారు. అంతే కాదు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయక పొగ ఈ ప్రభుత్వం మేక పోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగడ తామని ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**మల్దకల్ నవంబర్ 30(జనంసాక్షి)**



గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్లో గురుకుల పాఠశాలలో భోజనంతో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ భారిన పడి ప్రాణ పాయ స్థితిలో ఉన్న పట్టించుకోని ఉన్నతాధి కారం లు ప్ర భ ు త్వ పాఠశాలల పై ఎందుకింత చిన్నచూపు చూస్తున్నారని పిడిఎస్యు పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా ఆరోపించారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలను బందు విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్‌లలో గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ (లడ్డు), జిల్లా ఉపాధ్యక్షుడు రాకేష్, కమిటీ సభ్యులు తిరుమల్ ,రాజు, శివ కుమార్ పాల్గోన్నారు.

## ఫుడ్ పాయిజన్ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి

**ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ**

**వీపనగండ్ల, డిసెంబర్ 1 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలోని పలు గురుకుల పాఠశాలలో కొన్ని రోజుల క్రితం కలుషిత ఆహారం తిని అనారోగ్యం పాఠశాల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని నిరసనగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో పాఠశాలల బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని చాలామంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతూ ఆసుపత్రిలో చేరుతున్నారని ఇలాంటి సంఘటనలపై తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచిన నాణ్యమైన ఆహారం అందించడంలో పాఠశాల యాజమాన్యాలు చోద్యం చూస్తున్నారని మండిపడారు. గురుకుల పాఠశాలలకు ఆహార పదార్థాలు అందించే



గుత్తేదారు పైన తగు చర్యలు తీసుకొని గుత్తేదారు ని అనుమతిని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. దోషులను గుర్తించి విధుల నుండి సస్పెండ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కూరగాయలు, బియ్యం వసతి గృహాలకు వచ్చిన తర్వాత దాన పాఠశాల యాజమాన్యం పరిశీలించి నాణ్యతగా ఉంటే వాటిని వండించాలని తెలిపారు. ఫుడ్ పాయిజన్ సంఘటన పైన కమిటీ వేసి దోషుల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన పేట దివ్యాంగులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 27, 28 తేదీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వికలాంగుల క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా దివ్యాంగ క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జిల్లా నుంచి జోసెఫ్, మౌనిక, ఆశమ్మ, జ్యోతి, నాగమ్మ, ఆంజనేయులు, లక్ష్మి, షిరిష, పాల్గొనగా జోసెఫ్ షాట్ పుట్ బాలుర ఆర్థోపెడిక్ జూనియర్ విభాగంలో



రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించగా, సీనియర్ అంధుల రన్నింగ్ మరియు షాట్ పుట్‌లో రెండవ బహుమతులను నాగమ్మ గెలుచుకుంది. అలాగే ఆర్థోపెడిక్ జూనియర్ విభాగం క్యారమ్ లో శిరీషా రెండవ బహుమతి సాధించి, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. కాగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను శనివారం జిల్లా సంక్షేమ అధికారి జయ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడదాం



**డిఇఓ గోవిందు రాజులు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని నారాయణపేట డిఇఓ గోవింద రాజులు అన్నారు. నారాయణపేట జిల్లా విద్యాధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గోవిందరాజులును పిఆర్‌టియుటిఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్ధన్ రెడ్డి గౌరవాధ్యక్షులు తిరుపతి సంఘ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను పరిరక్షించుకునే బాధ్యతను అందరు తీసుకోవాలని, ప్రభుత్వ బడులలో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే బృహత్తర బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకొవాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని, పాఠశాలలో చదువుకునే పిల్లలకు కనీస వసతులు కల్పించే విధంగా అందరం కలిసి కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషయంలో శుచి-శుభ్రత పాటిస్తూ నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని పిల్లలకు అందించే విధంగా మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని సంఘ బాధ్యులను కొరారు.



# ఉసిరి చెట్టుకు పూజలు

**మఖ్తల్ నవంబర్ 30 (జనంసాక్షి)**

కార్తీక మాసం చివరి శనివారంను పురస్కరించుకొని మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ ఉపాధ్యాయులు శనివారం ఉసిరి చెట్టుకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ కార్తిక మాసంలో ఉసిరి చెట్టుకు పూజలు చేసి కార్తిక దీపాలు వెలిగించడంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. కార్తీకమాసం అనగానే దీపారాధన అని,ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేయడంతో సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఉసిరికాయలు తినడం వల్ల చలికాలంలో చల్లదనం వల్ల కపం, జీర్ణసంబంధమైన వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఓం ధాత్రి దేవి నమస్తుభ్యం, సర్వ పాప క్షయంకరి, పుత్రోన్ దేహి మహా ప్రాంజ్ఞే,యశోదహి బలంచమే,విష్ణుభక్తించ శాశ్వతం, నిరోగం కురుమారి అనిత్యం, నిష్టా కురు సర్వదా అనే మంత్రాన్ని పఠించారు. ఈ మంత్రోచ్ఛారణ వల్ల పుత్ర శోకం ఉండదని, జీవితాంతం సౌభాగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, రాధిక, ప్రభావతి, విజయనిర్మల అనిత, భీంరెడ్డి, సిద్రాం తదితరులు పాల్గొన్నారు.



## మహాసభకు తరలిన రైతులు

**బిజినేపల్లి నవంబర్ 30 (జనంసాక్షి)**

రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండుగలులో భాగంగా మహబూబ్నగర్లో నిర్వహిస్తున్న మహాసభకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో రైతులు. నాయకులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాములు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతుల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముందుకు సాగుతుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాసభలో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారి పర్వతాలు, నజీర్, సైదులు, ముక్తార్, కత్తె ఈశ్వర్, మిద్దె సూరి, శివయ్య యాదవ్. రైతులు ఉన్నారు

## సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం

### మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా శంకర్ లింగం

**మాగనూర్ నవంబర్ 30 (జనం సాక్షి):**



ఒక నిస్వార్థ నిజాయితీ కలిగిన కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తను గుర్తించి పార్టీ అధిష్టానం పదవి ఇచ్చి గౌరవించింది. మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సీనియర్ నాయకులు శంకర్ లింగంను నియమించింది.మాగనూరు మండలంలోని కోల్పూర్ గ్రామానికి చెందిన శంకర్ లింగంది రైతు కుటుంబం కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తగా సంవత్సరాలనుండి పార్టీని అంటిపెట్టుకొని నిస్వార్థంగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ వచ్చారు. అలాంటి వ్యక్తిని గుర్తించి మార్కెట్ డైరెక్టర్‌ను చేయడం విశేషమే.తన సేవలు గుర్తించి మార్కెట్ డైరెక్టర్ పదవిని కట్టబెట్టిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ముక్కంటికి 33333 దీపార్చన

### ముస్తాబైన శ్రీ ఉమామహేశ్వరాలయం

**మక్తల్ నవంబర్ 30(జనంసాక్షి)**



కార్తీక అమావాస్య సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్‌లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో డిసెంబర్ 1న అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 దీపార్చన కార్యక్రమం (లక్ష దీపోత్సవం) జరగనుంది. కార్తీక దీపోత్సవం కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ కమిటీ సభ్యులు కార్తీక మాసం సందర్భంగా కార్తీకదీపోత్సవం గత 30 రోజులుగా ప్రతి రోజు సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. డిసెంబర్ 1న అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్తీక అమావాస్య దీపోత్సవాన్ని పురస్కరించుకుని 1న ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ ,సివి ఆంజనేయులు, బి ఆంజనేయులు సూర్య, బి శ్రీనివాసులు ,పోలేపల్లి అనంత కుమార్,చిన్న కృష్ణయ్య తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ఆలయం వద్ద నిర్వహించనున్న కార్తీకదీపోత్సవం వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపం వెలిగించి శ్రీ ఉమామహేశ్వరుల కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. కార్తీకదీపం కార్యక్రమానికి శ్రీ మాణికేశ్వరి మాత శిష్యులు గౌరయ్య స్వామి ముఖ్యవక్తగా పాల్గొని ధార్మిక ఉపన్యాసం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకలో భక్తులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తోపాటు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గంటారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని వారు కోరారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి



### ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్

**వనపర్తి నవంబర్ 30 (జనంసాక్షి)**

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా పాన్ గల్ మండలంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయంతమైంది. వనపర్తి-కొల్లాపూర్ రూట్లో తిరిగే ఆర్టీసీ బస్సులు సాయంత్రం దాకా నిలిచిపోయాయి. రాకపోకలు వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు. కుమార్. రామంజీలు మాట్లాడుతూ, రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు అధికం అవుతున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే విద్యా శాఖా మంత్రిని నియమించాలని కోరారు ఫుడ్ పాయిజన్‌తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా,920 మంది ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రి పాలైనరన్నారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్,చరణ్, శివ, కిషోర్, ఉదయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అవగాహన

**బిజినేపల్లి నవంబర్ 30 (జనం సాక్షి)**



మండల పరిధిలోని మహదేవునిపెట్ గ్రామంలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాడిపశువులలో అధిక పాల ఉత్పత్తికి అవసరమైన వివిధ రకాల గడ్డి జాతి విత్తనాలు గురించి శనివారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ప్రాంతీయ పశుగ్రాస కేంద్రం హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త డా.అంజు బాసేరా మాట్లాడుతూ..పాడి రైతులందరూ తప్పనిసరిగా అధిక పోషక విలువలు కలిగిన స్వల్ప కాలిక రకాలైన పి సి -23, మొక్క జొన్న,సజ్జ మరియు దీర్ఘకాలిక రకాలైన కో -29, సూపర్ నేపియర్, స్మార్ట్ నేపియర్, ఛాయా ట్రీ రకాలను సాగుచేసి అధిక పాల దిగుబడిని సాధించాలని సూచించడం జరిగింది. 40 మంది గ్రామ పాడి రైతులకు ఒక్కొక్కరికి ఒక కెజీ (1%ఎస్త్ర%)మల్టి కట్టింగ్ గడ్డి కో-29 విత్తన కిట్ల ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది..ఈ ప్రాంత పాడి రైతులకు అవసరమైన గడ్డి జాతి విత్తనాల కోసం హైదర బాద్‌లో గల వారి కార్యాలయంలో సంప్రదించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గో సంరక్షణ పరిరక్షకురాలు విజయ రెడ్డి, గ్రామ పాడి రైతులు యల్ల స్వామి, ఆంజనేయులు, సత్యనారాయణ, శివ, యు.రాజు, బాలయ్య, రామచేంద్రి, నాగిరెడ్డి, నవీన్ రెడ్డి, మాధవ రెడ్డి, నాగరాజు, పి.తిరుపతి, మారుతి, తిరుపతి, గ్రామస్తులు రాజేందర్ రెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్య సంఘం నూతన అధ్యక్షులుగా కేఎం భాష

**పెబ్బేరు నవంబర్ 30 (జనం సాక్షి)**

పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ కెఎం భాష ఎన్నికయ్యారు. పట్టణ పరిధిలోని గ్రామీణ వైద్య సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. కౌంటింగ్ విధానంలో ఎన్నుకోగా డాక్టర్ కే ఎం భాషకు 35 ఓట్లు వచ్చాయి. పోటీలో ఉన్న డాక్టర్ సలీం కు 8 ఓట్లు రాగా డాక్టర్ గోవిందుకు మూడు ఓట్లు వచ్చాయి. మెజార్టీగా సభ్యుల అభిమానాన్ని అందుకుంటున్న డాక్టర్ భాషాను ముచ్చటగా మూడోసారి అధ్యక్ష స్థానం వరించింది. గ్రామీణ వైద్య సంఘం నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి గంగాధర్ కోశాధికారి పెరుమాళ భాస్కర్ ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి ఎన్నికయ్యారు. అనుభవజ్ఞులు గ్రామీణ వైద్యులు మధుసూదన్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆనంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు జిల్లాలోని వివిధ మండలాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షుడిని పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు.

# ప్రొబిషనరీ కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం చేసిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట బ్యూరో నవంబర్ 30 (జనం సాక్షి)**
శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన 172 మంది ప్రొబిషనరీ కానిస్టేబుళ్లకు ఈరోజు కమిషనర్ కార్యాలయంలో పోలీస్ విధుల గురించి మరియు క్రమశిక్షణ తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని సాధించిన ఉద్యోగానికి సార్థకత తీసుకొని రావాలన్నారు నేడు ఎంత ఉత్సహంగా ఉన్నారో రిటైర్మెంట్ వరకు కూడా ఇదే ఉత్సహంగా విధులు నిర్వహించాలన్నారు రాబోయే కాలంలో




మరింత టెక్నాలజీ వస్తుందని ఏరోజుకారోజు టెక్నాలజీ అందిపుచ్చుకోవాలన్నారు పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీకని ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని, పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ గా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్లో రిపోర్ట్ చేసిన ప్రొబిషనరీ కానిస్టేబుళ్లను అభినందించారు ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏఓ యాదమ్మ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, విష్ణు ప్రసాద్, సూపరిండెంట్లు మహమ్మద్ ఫయాజుద్దీన్, మహమ్మద్ అబ్దుల్ ఆజాద్, అలీషానిమ్మల. పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట వైకుంఠ దామాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్ నవంబర్ 30(జనంసాక్షి)**
సిద్దిపేట బై పాస్ రోడ్డులో గల ప్రశాంత్ నగర్ పరిది లోని వైకుంఠ దామాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ సందర్శించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట లో గల వైకుంఠ ధామన్నిగత మా ప్రభుత్వం రూ. 2కోట్లతో అభివృద్ధి చేసిందని,



వైకుంఠ ధామం అంటే దుర్వాసన అపరిశుభ్రత, అర్ధవంతంగా ఉన్న స్మశాన వాటికను సంస్కార వంతంగా తీర్చి దిద్దామని ఇది వైకుంఠ ధామం కాదు ఒక పార్క్ మాదిరిగా తయారు చేసుకున్నామని రోజు మార్నింగ్ వాకింగ్, యోగ ఇతర సమావేశాలు చేసుకొనే విలుగా అభివృద్ధి చేసుకున్నామని అంతిమ సంస్కారం వచ్చే వారికి బాధను మరిచె పోయే విధంగా ఒక ఆహ్లాద భరిత వాతావరణం ఉండేల వైకుంఠ ధామం ఉందన్నారు. దీని నిర్వహణ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు ఇంత బాగా నిర్వహణ చేయడం పట్ల కమిటీ అధ్యక్షులను కమిటీని అభినందిస్తు శాలువాతో సత్కరించారు.

# రాజకీయ ఉనికి కోసమే దీక్షా దివస్

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్దిపేట బ్యూరో నవంబర్ 30(జనం సాక్షి )**
రాజకీయంగా ఉనికిని కాపాడుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు నానా తంటాలు పడుతున్నారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. శనివారం రోజున సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో అత్తు ఇమామ్ మాట్లాడుతూ కెసిఆర్ చేసిన దిక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని చెప్పుకోవడం బాధాకరం అని అన్నారు. అమర వీరులను గుర్తు చేయకుండా ఏమో సాధించినట్లుగా దిక్ష దివాసులు నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్క అమరుల కుటుంబానికి కేసీఆర్ న్యాయం చేయలేదని ఇప్పుడు అధికారం పోగానే బిఆర్ఎస్



నాయకులు హంగామా చేస్తున్నారు 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చిన కేసీఆర్ ని,పార్టీని ప్రజలు నమ్మడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో బిఆర్ఎస్ పార్టీ ఓర్వడం లేదన్నారు . ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ పట్టణ కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గాయాజుద్దీన్. నజ్జు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

# రైతు పండుగకు భారీగా తరలి వెళ్ళిన రైతులు

**రాయికోడ్, నవంబర్ 30, (జనం సాక్షి)**
మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహించ తలపెట్టిన రైతు పండుగ కార్యక్రమానికి రాయికోడ్ మండలం నుండి పలు బస్సులలో రైతులు బాగా తరలి వెళ్లారు. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా పలువురు మంత్రులు పాల్గొనను న్నట్లు మండల వ్యవసాయ అధికారి



శ్రీమతి సరికా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు యాదయ్య, మల్లేశం, శివకుమార్, మమత,పలు గ్రామాల రైతులు ఎన్ ఆగమయ్యా, బాసిత్ పటేల్, బి వెంకటరెడ్డి,ఒగ్గు శ్రీనివాస్, జి విట్టల్, పండరి, సిద్ధారెడ్డి, కాజా పటేల్, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల కృషి అభినందనీయం

## ఎండిఆర్ పౌండేషన్ కో-కన్వీనర్ మాదిరి పృథ్వీరాజ్

**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 30(జనంసాక్షి)**
పటాన్ చెరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఎండీఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాదిరి ప్రిథ్వీరాజ్... అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని సత్కరించి, వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ... రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి.. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించింది.

# ఎమ్మెల్యే చొరవతో విద్యార్థులకు వీధిలైట్ల ఏర్పాట్లు

**నిజాంపేట్ నవంబర్ 30 (జనంసాక్షి)**
మండలం బాచేపల్లి గ్రామ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలకు వెళ్లే దారిలో వీధి దీపాలు లేకపోవడంతో విద్యార్థుల ఉపాధ్యాయుల కోరిక మేరకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాలతో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్



ముదిరాజ్ విద్యుత్ అధికారులు లైన్మెన్ కిషన్ బంజ జనార్ధన్ ఆధ్వర్యంలో స్తంభాలను, వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కె. రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, ఆర్సీ, నవంబర్ 30(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల కరిక్యులంలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే నాసా కాంటెస్ట్ 2024-25లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ గ్రూపులుగా విభజించి అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారు పూర్తిచేసిన ప్రాజెక్టులను అమెరికాలో గల నాసా సంస్థకు పంపించడం జరుగుతుంది. దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు నాసా కిట్స్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కె.రాజేష్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి స్థాయి నుండి విద్యార్థులలో అంతరిక్షం పై అవగాహన ను కల్పించే విధంగా ఉన్న ఈ



కార్యక్రమాన్ని అభినందించవలసినదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏజీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాసా కాంటెస్ట్ 2024 -25 లో పట్టణానికి మొదటి బహుమతి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజీవ్ ప్రియదర్శన్,అకాడమిక్ కోఆర్డినేటర్ గోపి, అకాడమిక్ డీన్ అండ్ సి ఇన్చార్జ్ చంద్రశేఖర్, నాసా ఇంచార్జ్ వాసు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# రాష్ట్రవ్యాప్త బంధుకు డివైఎఫ్ఐ మద్దతు

**సదాశివపేట నవంబర్ 30(జనం సాక్షి)**
రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల రాష్ట్రవ్యాప్త బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలిపిందని జిల్లా కార్యదర్శి అనిల్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ స్కూల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇటీవల ఫుడ్ పాయిజన్ వల్ల అనారోగ్యానికి గురై చనిపోయిన విద్యార్థి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి, ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు హాస్టల్లో గురుకుల పాఠశాలలో నిరంతరం తనిఖీలు చేసి నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని అన్నారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## డిసెంబర్ 1న హలో మాల చలో హైదరాబాద్

**బెజ్జంకి,నవంబర్30,(జనం సాక్షి):**

డిసెంబర్ 1వ తేదీన మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల సంఘాల రాష్ట్ర నాయకులు రాచూరి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు తెలంగాణ మాల



మహానాడు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసుకొని ఎబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాద్ లోని ఫరేడ్ గ్రౌండ్‌లో ఐదు లక్షల మాలలతో సింహ గర్జన పేరిట ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలోని ప్రతి మాల కుటుంబం నుంచి తప్పకుండా లక్షలాదిగా తరలి వచ్చి మలాల సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమానికి మాల ఎమ్మెల్యేలు, ఎంపీలు వివిధ ప్రజాప్రతినిధులతో పాటు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు,రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుల తో పాటు మాల మేధావులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాసూరి మల్లికార్జున్ అన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

**దౌల్తాబాద్ నవంబర్ 30(జనం సాక్షి)**

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అక్కం శేఖర్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజుకు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి సమగ్ర శిక్షలో చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నామ న్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగంలో ఉండి మృతి చెందిన ఉద్యోగులకు ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను శాశ్వత ఉద్యోగుల గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనివెంటనే నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు లేదంటే తదనంతరం ఉద్యోగులంతా సమ్మెకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాడి రాజు, సంఘ సభ్యులు పెంటయ్య, నగేష్, చంద్రమౌళి, మల్లేశం,కేజీబీవీపీ సిబ్బంది మమత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

చారకొండ, నవంబరు 30 (జనం సాక్షి)



భుత్పూర్ మండలంలోని అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, రైతులు, అధికారులు, శనివారం ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తఫముజ్జుబాయి, పానుగంటి అంజయ్య నాగేందర్, నరేష్ నాయక్, గ్యార లక్ష్మణ్, శంకర్, సందీప్ రెడ్డి, శ్రీను, గోరెటి శివ, జైపాల్, సహదేవ్, మహిళా సంఘం సభ్యులు, రైతులున్నారు.

# జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత

**బెజ్జంకి, నవంబర్ 30,(జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలపై నియమించే మానిటరింగ్ కమిటీలో ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ (పిపిఎల్)లో భాగస్వామ్యం కల్పించాలని సిద్దిపేట జిల్లా పిపిఎల్,స్వేరో నెట్వర్క్ అధ్యక్షుడు ఉప్పులేటి బాబు వారి కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అంగన్వాడి కేంద్రాల నుండి పీజీ కళాశాలాలతో పాటు సాంఘిక సంక్షేమ, బిసి గురుకుల, జనరల్ గురుకుల, మైనార్టీ గురుకుల, ట్రైబల్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ అనేక కార్యక్రమాలు చేపడుతుంది అని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వారికి అందే విధంగా కృషి చేస్తూ,మా దృష్టికి వచ్చిన చిన్న చిన్న సమస్యల్ని మాకు తోచిన ఆర్థిక సహాయంతో,దాతల సహకారంతో కావచ్చు,అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు నిరంతరంగా పిపిఎల్ పనిచేస్తుందని మీకు తెలియజేయడానికి సంతోషిస్తు న్నాం అని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలపై మానిటరింగ్ కమిటీ నియమించేం దుకు ఆదేశాలు జారీ చేసింది. ఆ కమిటీలో పిపిఎల్ పక్షాన పనిచేయడానికి మాకు అవకాశం కల్పిస్తారని మీతో విజ్ఞప్తి చేస్తున్నము అని,విద్యార్థుల తల్లిదండ్రులుగా,గురుకుల పాఠశాలల పై మాకు ఉన్న అవగాహనను మీతో కలిసి పని చేసేందుకు కమిటీ సభ్యులుగా అవకాశం కల్పిస్తారని ఉప్పులేటి



బాబు కలెక్టర్‌కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మెట్ల శంకర, పిపిఎల్ నాయకులు కల్లాడి సంజీవ్, దప్పు భాగ్య, పోతరాజు జమున, పొన్నాల నర్షిములు బెజ్జంకి తిరుపతి, పోతరాజు ప్రకాష్ పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస సందడి

**కోహెడ నవంబర్ 30(జనంసాక్షి ):**

మండలం తంగళ్ళపల్లి గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నవంబర్ 2వ తేదీ నుండి దేవాలయ ప్రాంగణంలో ప్రతిరోజు సాయంత్రం సూర్యాస్తమయం తరువాత ఆకాశ దీపాన్ని భక్తులు వెలిగించి, ధ్వజారోహణం చేయడం జరుగుతుందని ఆలయ అర్చకులుకిరణ్ కుమార్ తెలిపారు. కార్తీక మాసంలో వచ్చే ప్రతి సోమవారము, ఏకాదశి, కార్తీక పౌర్ణమి, నాగుల చవితి, మాస శివరాత్రి లాంటి ప్రత్యేక పర్వదినాలలో దేవాలయ ప్రాంగణంలో ఉన్న పరమశివుడికి, మార్కండేయ స్వామికి, గణపతి దేవుడికి, పార్వతి దేవికి,, సుబ్రమణ్య స్వామికి, సూర్య భగవానుడికి,



మహానందీశ్వరుడికి, కూర్మాతారంకు, నవగ్రహాది దేవతలకు, ప్రత్యేక అభిషేకములు, పూజలు, అలంకరణలు గ్రామంలోని భక్తుల చేత నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాస శివరాత్రి రోజు రావుల శైలజ పరమశివుడికి అలాగే మార్కండేయ స్వామివార్లకు నూతన వస్త్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటూ ఆకాశ దీప కార్యక్రమాన్ని, తదితర పూజా కార్యక్రమాలను కార్తీక మాసంలో ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ఆలయ ప్రధాన అర్చకులు కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన సేవకులు వెల్ది రాజేశం, అర్చనపల్లి రాజు, గ్రామస్తులు, భక్తులు అరుణ, రావుల శైలజ, రాజమణి, విజయలక్ష్మి, సుజాత, శశికళ, లలిత, స్వరూప, లావణ్య, లత, జ్యోత్స్న, వాణి, కావ్య, కృష్ణవేణి, రమ్య రెడ్డి, కవిత, కళావతి, లక్ష్మి, శోభారాణి, జ్యోతి,రజిత తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల అంజన్నకు జనహారతులు

**శివ్వంపేట నవంబర్ 30 (జనంసాక్షి)**

కార్తీక మాసం ఆఖరికి శనివారాన్ని పురస్కరించుకొని శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి స్వయంభూ క్షేత్రానికి శనివారం సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలతో పాటుగా జంట నగరాలు అలాగే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దేవాలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో స్వామివారికీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆంజనేయస్వామికీ అభిషేకం, అర్చన, మన్యాసుక్త పారాయణం, బిల్వ దళార్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామాలయంలో స్వామివారి దర్శనం పూజల తర్వాత అర్చకులు భక్తులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కొందరు భక్తులు, దంపతులు సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో సామూహిక



సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్ద సంఖ్యలో ఆచరించి, వారి మొక్కులు తీర్చుకున్నారు. రామ మందిరంలో స్వామివారి దర్శించుకొని భక్తులు అభిషేకాలు నిర్వహించారు. అయితే కార్తీక మాసం శనివారం రెండు కలిసి రావడంతో భక్తజనంతో ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణ ప్రాంతాలు నిండుగా జన జాతర లాగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు శాస్త్రుల దేవాదత్తు శర్మ, పూజారులు శ్రీవత్సవ శర్మ, శ్రీహర్షశర్మ, చరణ్ శర్మ, దేవిశ్రీ ప్రసాద్ శర్మ, ప్రభురాజశర్మ, సిబ్బంది రామకృష్ణ, నరసింహులు, ప్రకాష్ లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 30 (జనం సాక్షి )**

బ్యాంకు అధికారులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి కాంతి అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి బై పాస్ వద్ద కెనరా బ్యాంకు తన 18వ శాఖను బ్యాంకు



ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు రైతులకు, ఎంఎస్ఎం ఈ, ఉపాధి, అన్ని ప్రాధాన్యత రంగాలకు ఎటువంటి అడ్డంకులు కల్పించకుండా ఖాతాదారులకు విరివిగా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కోరారు. ఈ సందర్భముగా కెనరా బ్యాంకు వారు సిఎస్ఆర్ ఫండ్ ద్వారా పోతిరెడ్డి పల్లి జెడ్ పిహెచ్ స్కూల్ వారికీ నలభై నాలుగువేల ఏడువందల ఏడు రూపాయలు వెచ్చించి సౌండ్ సిస్టంను అందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి శ్రీనివాస్, జిల్లాలీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన

**శివ్వంపేట నవంబర్ 30 (జనంసాక్షి)**

మండల కేంద్రమైన శివ్వంపేట మండల వనరుల కేంద్రం వద్ద మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శనివారం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన



దీక్షను చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో నిరసన కారులు వారి ఉద్యాగాలను క్రమబద్ధీకరిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షలో పనిచేయుచున్న సీ ఆర్పీలు, కో ఆర్డినేటర్ లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్ లు ఇంకా కేజీబీవీలలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందినీ వెంటనే క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది. వీరి ఆందోళన కార్యక్రమానికి మండల టీపీటీఫ్ మండల భాద్యులు నారాయణ్ గౌడ్, సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి ఇందుమతి లు వచ్చి వారి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు తక్షణం ఏంటీఎస్ వర్తింప చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# రైతు పండుగ సభకు మక్తల్ రైతుల ప్రభంజనం

- వేలాది సంఖ్యలో తరలిన రైతన్నలు
- వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ నవంబర్ 30 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఎడాది పూర్తికావస్తున్న సందర్భంలో పాలమూరు జిల్లా కేంద్రంలో రైతు పండుగ సభకు పెద్ద ఎత్తున మక్తల్ నియోజవర్గం నుంచి రైతన్నలు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వాహనాలను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కేవలం ఒక్క ఏడాదిలోనే రైతుల సంక్షేమం కోసం 54 వేల 280 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ఇందులో రెండు లక్షల రుణమాఫీ కింద దాదాపు 22 లక్షల మందికి పైగా రైతులకు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేసామని అన్నారు. దీంతోపాటు ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం రైతు బీమా, పంట నష్టం కింద ఎకరానికి 10000 ఆర్థిక సాయం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఇతర వ్యవసాయ సబ్సిడీల రూపంలో కేవలం ఏడాదిలోనే 54,000 కోట్లకు పైగా ఖర్చు చేశామని ఇంత భారీ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వము ఖర్చు చేయలేదని అన్నారు. రైతన్నల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. రైతు పండుగ సభకు తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతన్నలు ఉన్నారు.

# శ్రీ ప్రతిభ విద్యానికేతన్‌లో విద్యార్థులకు మాక్ పోలింగ్



**మాగనూర్(జనం సాక్షి):**

మాగనూరు మండల పరిధిలోని శ్రీపతిభ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా .పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ ఏ విధంగా నిర్వహిస్తారో తెలియజేస్తూ..18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకులు ఓటర్లు నమోదు చేయించుకుని ప్రతి ఒక్కరు ఎలక్షన్‌లో ఓటు హక్కు వినియోగించుకుని భాగస్వాములు కావాలని అన్నారు. తమ ఇండ్లలో ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేయించడమే కాక రాబోయే ఎన్నికలలో ఓటు వేసే లా విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో జనరల్ ఎలక్షన్ మాదిరి ఓటింగ్ చేయించడం జరిగింది పెద్ద ఎత్తున ఎన్నికలలో పాల్గొని ఓటర్ల చైతన్యాన్ని నింపారు దాదాపుగా 6 మంది పోటీలలో పాల్గొనగా వేదాంత్ గెలుపొందడం జరిగింది. విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ బాధ్యతల పేరుతో విద్యార్థులను ఎన్నికలలో భాగస్వాములను చేసి తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు, ఈ ఎన్నికల నిర్వహణ విద్యార్థులు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, ఏసు వన్నెష్ సురేష్ ,హనుమంతు, స్వర్ణలత, లక్ష్మి, సంధ్య, భారతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## టీఎస్ యుటిఎఫ్ పానుగల్ మండల ప్రధాన కార్యదర్శిగా వీపనగండ్ల గ్రామ వాసి దయ్యపు రాము

**వీపనగండ్ల (జనం సాక్షి)**



మండల కేంద్రంలో జరిగిన పానుగల్ మండల మహాసభ లో టీఎస్ యుటిఎఫ్ పానుగల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్ ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా మల్లేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వీపనగండ్ల గ్రామానికి చెందిన రాముడు, ఉపాధ్యక్షులుగా తిరుమలేష్ చారి, చెన్నమ్మ, కోశాధికారిగా కృష్ణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా అక్బర్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కన్వీనర్గా కృష్ణ, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్గా మధు, కార్యదర్శులుగా రఘురాం, నాగరాజు, సంధ్యారాణి,వెంకటేష్, వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు హమీద్, జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా కార్యదర్శులు మురళి, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో నవంబర్ 30 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ సోదరుడు మురళి ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మురళి మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శబరికి పయాణమైన అయ్యప్ప స్వాములు

**శివ్వంపేట నవంబర్ 30 (జనంసాక్షి)**

నియమనిష్టలతో అయ్యప్ప స్వామి మాలదరణ చేసిన స్వాములు మండలకాలం 41 రోజుల పాటు కఠోర శ్రమతో అయ్యప్ప దీక్షకు పూనుకున్నారు. ఈ దీక్షలో ప్రతిరోజు ఉబయ సాయం సంధ్యా సమయాలలో చన్నీటి స్నానం చేస్తూ, స్వామివారికి ఉభయ కాలాలలో శరణు ఘోషలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. మండల పరిధిలోని చెన్నాపూర్, పెద్దగొట్టిముక్ల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, పెద్ద గొట్టిముక్కల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో వారి యొక్క సన్నిధానాన్ని ఏర్పాటు చేసుకొని, వారి మండల కాలం దీక్షను పూర్తి చేసుకున్నారు. శనివారం పడిపూజ నిర్వహించి ఇరుముడులు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు గురుస్వాములు మురళిరెడ్డి, బోళ్ల భిక్షపతి, ఎరుకలి భిక్షపతి, బోళ్ల ఆంజనేయులు, నర్సారెడ్డి, రవీందర్ యాదవ్ స్వాముల ఆధ్వర్యంలో స్వాములందరూ అయ్యప్ప ఆరాధన, అష్టోత్తరం, మెట్లపూజ, పంచమృతాలతో అభిషేకం, భస్మ, గందా, పసుపు, కుంకుమ, పండ్లు, పళ్ళ రసాలు, పలు రకాల పుష్పాలతో వేదమంత్రాల స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. నైవేద్య సమర్పణ, మంత్రపుష్పం, మంగళ నీరాజనం పటించారు. ఆ తర్వాత పడి ముట్టించి శరణు ఘోషలు, భూతనాథ స్తుతిని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ పడిపూజకు హాజరైన భక్తులకు అయ్యప్ప స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.



## బీజేపీలోకి మలిదశ ఉద్యమకారుడు

**వనపర్తి,నవంబర్30(జనంసాక్షి):**

వనపర్తి పట్టణానికి చెందిన 2009 తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు ఉందెకోటి ఆంజనేయులు,డాక్యుమెంట్ రైటర్ నాగరాజు శనివారం బీజేపీలో చేరారు.జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉందెకోటి ఆంజనేయులు మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై , దేశం కోసం ,ప్రజల కోసం సేవ చేయాలని నిర్ణయించుకొని బీజేపీలో చేరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.మాధవ రెడ్డి,ఏ.రామన్ గౌడ్ లు పాల్గొన్నారు.



## రైతు పండగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**ఉర్కొండ నవంబర్ 30 (జనంసాక్షి)**

మహబూబ్ నగర్‌లో జరిగే రైతు పండుగ బహిరంగ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు రానున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున వాహనాలతో ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభగోని వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు మల్లేష్, దుబ్బ బాలస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండుగ సభకు బయలుదేరిన కృష్ణ మండలం కాంగ్రెస్ నాయకులు

**కృష్ణ, నవంబర్ 30 (జనం సాక్షి)**

కృష్ణ మండలం నుంచి భారీగా తరలిన రైతులు,మహబూబ్ నగర్‌లో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు పండుగ ఉత్సవాలకు కృష్ణ మండలం నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కున్సీ రాజప్ప గౌడ్, మండలంలోని రైతులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ దయాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, కున్సీ బన్నప్ప సౌకరి, విజయప్ప గౌడ్, రుద్రప్ప గౌడ్ అయిన పూర్ ప్రభాకర్ రెడ్డి, హిందూపూర్ లక్ష్మీనారాయణ, షేకప్ప గౌడ్, అంజప్ప తంగేడి, హనుమంతరాయ, మాస్టారు నాగరాజు, ఖానాపూర్ శరణప్ప ,కున్సీ పల్లే సురేష్, నల్లే శీను, కున్సీ పిట్టల ప్రభు, శంకరప్ప, గౌరప్ప, గుడేబల్లూర్ సోమ సంతోష, సి నాగప్ప, మురారహ దొడ్డి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు బంద్ విజయవంతం

మధ్యాహ్న భోజనం సంబంధించిన నిధులు సక్రమంగా ఇవ్వకపోవడం, పెరిగిన ధరలకు అనుకూలంగా నిధులు ఇవ్వకపోవడంతో నాణ్యమైన భోజనం పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనంలో గురుకుల పాఠశాలలు కొనసాగడంతో సరిపడ గదులు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో తరచుగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. కావున సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గురుకులాల్లో కొంతమంది విద్యార్థులు మానసిక ఒత్తిడి వల్ల విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్న పరిస్థితి ఉందన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు కనీసం అవగాహన సదస్సులు నిర్వహిస్తే మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి అవకాశం ఉందని ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉంటుందని అన్నారు. గతంలో సంగారెడ్డి జిల్లాలో బీసీ గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థి మృతి చెందిందని నారాయణఖేడ్ నియోజకవర్గం బీబీపేట్ గ్రామంలో హైస్కూల్లో ఫుడ్ పాయిజన్ జరగడం 25 మంది అస్వస్థకు గురైన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు కోసం అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించి ప్రతి పాఠశాలలో అధిక నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్,రాజు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు..



## రైతు పండుగను వీక్షించిన నాయకులు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 30 (జనంసాక్షి)**

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబునగర్‌లో జరుగుతున్న రైతు పండుగను పాతిరెడ్డిపల్లి రైతు వేదికలో శనివారం ప్రత్యక్ష ప్రసారం ద్వారా మంజీరా రైతు సమఖ్య అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘురాం, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాములు గౌడ్, మహమ్మద్ ఆసిఫ్, షేక్ సబెర్, రైతులు ధనుంజయ, బరతప్ప, మల్లికార్జున్ శెట్టి, సంగ్రామ్ శివశంకర్, నాగిరెడ్డి, ఏడిఏలు రమ్య, వెంకట లక్ష్మి, శ్రీనివాస్, ప్రతిభ లు వీక్షించారు.



## పేదలను ఆదుకునేది సీఎం సహాయనిధి పథకం

**తూప్రాన్ నవంబర్ 30 (జనం సాక్షి)**

అనారోగ్యంతో బై ఆసుపత్రుల పాలై నా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడు తుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట, వడ్ల దయానంద చారి అత్యవసరంగా ఆపరేషన్ ఖర్చుల కోసం 2,50,000. రూపాయల ఎల్ఓసి చెప్పిన అందజేసిన సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉప అధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ,కాసం రంజిత్ రెడ్డి ,వడ్ల.వెంకట చారి, పిట్ల .వెంకటేష్, పిట్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాది దొరల ప్రభుత్వం కాదు..ప్రజల ప్రభుత్వం

పదేళ్లపాటు పాలించిన మీలాగే మేము ఉంటామని అనుకోవద్దని బిఆర్ఎస్ నేతలకు డిప్యూటీ సీఎం హితవు పలికారు. ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాల ఫలితమే ఈనాటి రైతు పండుగ కు కారణమన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి పండుగలు చేస్తామని తెలిపారు. ఏడాది కాలంలోనే ప్రజల వద్దకు వెళ్తాం, నిలదీస్తాం అంటే నవ్వొస్తుందని, పదేళ్ల పాలించిన మీరు రైతులకు చేసిన మేలు చెప్పడానికి ఒక్కటి కూడా లేదని, నాకు చెప్పడానికి ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని10 ఏళ్ల పాటు పాలించిన మీరు ఏ ఒక్కటి పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కృష్ణ జలాలను రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు అందించాలని నాటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేసిందని, పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జీవో జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. పాలమూరును ఎడారిగా మార్చింది గత పాలకులే అన్నారు. నల్లగొండ జిల్లాలో ప్రారంభించిన శ్రీశైలం సొరంగ మార్గం ప్రాజెక్టు వద్ద సమీక్ష చేశామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికి సమీక్ష చేశామని, కృష్ణా నదిపై సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రతినెల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికతో కాళేశ్వరం నీళ్లు లేకుండానే 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక రికార్డు అని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు వాయిదాల్లో మాఫీ చేశారని, మీరు చేసిన మాఫీ రైతుల వడ్డీలకే సరిపోలేదని, రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అరకొరగా చేసి చేతులు దులుపుకున్నారని ఆయన మండిపడ్డారు. ఆగస్టు 15 లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 15 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని, దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అన్నారు. ఆధార్ కార్డు నెంబర్లు సరిగా లేక, ఇతర సాంకేతిక ఇబ్బందులతో నిలిచిపోయిన రైతుల రుణమాఫీ వివరాలను ఇంటింటికి వెళ్లి సేకరించామని, ఆ విధంగా నిలిచిపోయిన 3.20 లక్షల మంది రైతుల వివరాలు సరిచేసి 3000 కోట్ల రూపాయలు ఈరోజు వారి ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యల పట్ల మీలాగా దుప్పటి కప్పుకొని పడుకోలేదని, మీ పదేళ్ల పాలనలో పంట నష్ట పరిహారం గురించి పట్టించుకోలేదని, మేము అధికారంలోకి రాగానే పంట నష్టపోయిన రైతులకు 100 కోట్లు విడుదల చేశామన్నారు. రైతు బీమా పథకం కింద వారి పక్షాన ప్రభుత్వమే 1,433 కోట్లు ప్రీమియం చెల్లించిందని తెలిపారు. పంటల బీమా కోసం రైతుల పక్షాన 2500 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రికరణ, సబ్సిడీపై విత్తనాల సరఫరా వంటి కార్యక్రమాలను ఇందిరమ్మ ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. ఒక్క ఏడాదిలో కేవలం రైతుల కోసం 73 వేల కోట్లు కేటాయించామని, ఇది మా కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమన్నారు. రూపాయి రూపాయి పోగుచేసి సంపద సృష్టించి ముందుకు పోతున్నామని, ప్రజల కోసం నిబద్ధత తో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ శాసన సభా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, పర్ణిక రెడ్డి, వాకిట శ్రీహరి, టి రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో పాటు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# శుభ్రతతో పాటు మెనూ అమలు చేయడం తప్పనిసరి

## మండల నోడల్ ఆఫీసర్ నరేష్

**మల్దకల్ నవంబర్ 30 (జనంసాక్షి)**

నాణ్యమైన మధ్యాహ్న భోజన అమలులో శుభ్రతతో పాటు మెనూ అమలు చేయడం కూడా తప్పనిసరని మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ అన్నారు.శనివారం మండల పరిధిలోనిఅమరవాయి కాంప్లెక్స్ పరిధిలోని 20 పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, ప్రధానోపాధ్యాయులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆహార భద్రతా చట్టానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం వండే పదార్థాలను నిలువ చేసే విధానాన్ని,వంట



గదిలో శుచి శుభ్రత పాటించే విధానాలను, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడాన్ని,భోజనం వండేటప్పుడు వడ్డించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వీడియో ద్వారా అవగాహన కల్పించారు. వారానికి మూడు గుడ్లు మెనూను తప్పనిసరిగా పాటించాలని,మెనూ పాటించేటప్పుడు వివిధ పదార్థాల పరిమాణాలను ఏ విధంగా తీసుకోవాలో తెలియజేశారు. అన్ని అంశాలు పాఠశాలల్లో జరిగేటట్లు పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులతో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతిరోజు పర్యవేక్షించి వివరాలను ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజు కమిటీ ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు భోజనం వడ్డించాలని అన్నారు. ఫుడ్ టేస్ట్ రిజిస్టర్లు తప్పక నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మహేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఇన్చార్జి ఉపాధ్యాయులు విష్ణు, సుమలత, ఆక్షితుడు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

## నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 30( జనం సాక్షి):**

రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ చెల్లింపు అన్నదాతల సంక్షేమానికి రూ. 54,280 కోట్లు చెల్లించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని టీపీసీసీ కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి మహబూబ్ నగర్లో శనివారం జరిగిన రైతు పండుగ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాలను పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు,రైతు కూలీల పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోఖంలో వెలుగులు నిండాయని వారు అన్నారు. అదే విధంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం



అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం




**మహబూబ్ నగర్ కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు**

**మెదక్ జిల్లా బ్యూరో/ కొల్చారం, నవంబర్ 30 (జనం సాక్షి):**

ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని రాబోయే కాలంలో రైతుల కోసం బృహత్తర కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి నేడు మహబూబ్ నగర్‌లో జరుగనున్న రైతు పండుగ కార్యక్రమంలో ప్రకటించనున్నట్లు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, రైతులు శనివారం ఆర్టీసీ బస్సులో మండల నోడల్ అధికారి బాల్ రెడ్డి, కొల్చారం మండలం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొల్చారం బస్టాండ్ ఆవరణలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. 54 వేల 280 కోట్ల రూపాయలు రైతుల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. రైతుల కోసం పనిచేసే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పై బిజెపి బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అల్లు మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుక్కాపూర్ శ్రీశైలం, యాదగిరి, పంతులు సంగమేశ్వర్, నాగం రమేష్, అశోక్, గొండ కృష్ణ, శేఖర్, మహేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అంజా గౌడ్, జోగిపేట విటల్ గౌడ్, అచ్చన్నపల్లి శ్రీరాములు, ప్రభాకర్, చిన్న రాయన్న, వెంకట నరసింహులు భద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలి

**మినిమం టైం స్కేల్ అమలు చేయాలి**

**ఎమ్మార్సీ కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన**



**కౌడిపల్లి నవంబర్ 30 (జనం సాక్షి)**

మెదక్ జిల్లా కౌడిపల్లిలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వెంటనే పేస్కేల్ అమలు చేయాలని, అదేవిధంగా ఉద్యోగులకు జీవిత బీమా, ఆరోగ్య భీమా పదవి విరమణ బెనిఫిట్స్ అందించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. శనివారం నాడు ఎమ్మార్సీ కార్యాలయం ముందు కౌడిపల్లి ఉమ్మడి మండలాలకు చెందిన ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు, పిటిఐలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్ లు కలిసి ఎంఆర్సి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర పిలుపు మేరకు మెదక్ జిల్లా ఎంఐఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను మేము అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేసి అప్పటివరకు పేస్కేల్ అమలు చేస్తామని మాటిచ్చాడని, తక్షణమే పేస్కేల్ అమలు చేసి, రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ నరేష్,సీఆర్పీలు, అంజయ్య, మల్లేశం, రాజశేఖర్, పిటిఐ లు కృష్ణగౌడ్, సత్యం, యాదగిరి, మహిపాల్, అజీమ్, సౌజన్య, సంగీత, మెసెంజర్ సంజీవులు పాల్గొన్నారు.

## ముంగి రైతు వేదికలో..రైతు పండగ..!

**న్యాల్ కల్, నవంబర్ 30, (జనం సాక్షి) :**

ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు నేస్తం.. రైతు పండగ" కార్యక్రమాన్ని మండలంలోని ముంగి రైతు వేదికలో నిర్వహించారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అధికార, విపక్ష పార్టీ శ్రేణులతో పాటు రైతులు "రైతు పండగ" కార్యక్రమంలో పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన పాలమూరు సభను స్థానిక రైతులు వీక్షించారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం కావలసిన కార్యక్రమం సాంకేతిక కారణాలతో (పాలమూరులో) సాయంత్రం నాలుగు గంటల అనంతరం ప్రారంభమైంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, తదితర శాస్త్రవేత్తలు అత్యాధునిక సాగు పద్ధతులతో లాభసాటి పంటల వ్యవసాయ యాంత్రీకరణ, తదితర అంశాలపై



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓ లు సాయిలు, సాయి కిరణ్ రెడ్డి,నాగేష్, సన్నిత్ రెడ్డి,మాధవి,సుమలత, అర్చన శ్రీ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు హాజరయ్యారు.

# డిసెంబర్ 1న మాలల సింహ గర్జన జయప్రదం చేయండి

## మాల మహానాడు యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్



**చేర్యాల నవంబర్ 30 (జనంసాక్షి) :**

డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా మాల మహానాడు యూత్ ప్రధాన ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నీ కులాల వారు సమావేశాలు నిర్వహించుకుంటారని, అలాంటప్పుడు మాలలు సమావేశం జరుపుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మేము వేరే కులాల గురించి మాట్లాడట్లేమని, మా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు దోచుకుంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల్లో పోస్టులు వారికే వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని చందా శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

# మల్లేశ్ మరణం సిపిఐకి తీరని లోటు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

**హుస్నాబాద్ (జనంసాక్షి):**



చిన్న తనం నుండి సిపిఐ నిర్వహించే ఉద్యమాలకు ఆకర్షణీయులైన నక్క బాల మల్లేశ్ విద్యార్థి సంఘమైన ఎఐఎస్ఎఫ్, యువజన రంగంలో ఎఐవైఎఫ్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో రాష్ట్ర నాయకులుగా ఈ ఏడాది ఆగస్టు నెలలో హన్మకొండ లో జరిగినట్టి సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శిగా ఎంపికైన నక్క బాల మల్లేశ్ శనివారం నాడు గుండె పోటుతో మరణించడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) హుస్నాబాద్ మండల సమితి పక్షాన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య, కొహెడ కొమురయ్య, ఏగ్గొజు సుదర్శన్ చారి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ మండల నాయకులు జంగ విజయ, కాల్వల ఎల్లయ్య, సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి సంతాపం తెలిపారు.



# విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రపంచానికి ఆదర్శం

**తూప్రాన్ నవంబర్ 30 (జనం సాక్షి)**

విద్యార్థుల మేధాశక్తి తో చేసే వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని గీతా స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. తూప్రాన్ గీతా హైస్కూలులో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన లు నిర్వహించడం వల్ల విద్యార్థుల మేధాశక్తి తో తయారు చేసే ప్రయోగాలు ప్రపంచానికి ఉపయోగపడతాయని అన్నారు విభిన్న ప్రక్రియల్లో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. తెలుగు,హిందీ, ఆంగ్లం మరియు గణితం, సైన్స్, కంప్యూటర్ విషయాలకు సంబంధించి ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు,నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం ఈ ప్రదర్శన యొక్క ముఖ్యోద్దేశమని అన్నారు.ప్రతి ఏడు నిర్వహించడం వల్ల విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలుగుతున్నారని అన్నారు.ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# తండాలో నీటి ఇబ్బందులకు బోరు మోటర్

**చిన్నశంకరంపేట: నవంబర్ 30 (జనం సాక్షి)**

చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండ పంచాయతీలో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని గ్రామస్తులు కావేరి స్టీల్ పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, పరిశ్రమ హెచ్ఆర్ మంజు,కౌషల్ శర్మ ,వారు స్పందించి తండాలో శనివారం బోరు బావి తవ్వించారు. గ్రామంలో నీటి ఇబ్బందులు తొలిగిపోయాయని గ్రామస్తులు పరిశ్రమ యజమాని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ మంజు, కౌశల్ శర్మ ,సంతోష్ గౌడ్, లాల్య నాయక్, డాక్టర్ శివ, జగన్ నాయక్, శీను నాయక్, గోపాల్ నాయక్, ఉన్నారు.

